రాధ పడిన బాధ

"అబ్బా! రాధా! ఒక్కసారి వచ్చి వెళ్ళవే తల్లీ. నీకు నీ పెద్దలకి వేయి నమస్కారాలు పెడ్తాను. వూరికేనే వుంటావుగా. ఆ మాయదారి పుస్తకం తర్వాత చదువుకో కూడదూ?..." వంటింట్లోంచి బామ్మ పుట్టుపూర్వోత్తరాలెత్తటంతో చదువుతున్న పత్రిక డ్రాయరుమీదకు గిరాటు కొట్టి విసవిసా రాధ వంటింట్లోకి వెళ్ళింది. "కాస్త ఆ నాలుగు అరిటికాయలూ తరిగి పెట్టు. పోపు మాడిపోతోంది" అంది బామ్మ, అంత ముందరగా యెందుకు వేసుకోవాలి? నాలిక చివరదాక వచ్చిన ప్రశ్నను రాధ బలవంతాన తెప్పి లోపలకు నెట్టింది. మూలనున్న కత్తిపీటను విసురుగా ముందర వేసుకుని రాధ గబగబా పెచ్చుతీయ్యటం మొదలుపెట్టింది. వెధవది. ఛీ! కథమధ్యలో వదిలేస్తే పట్టుపోతుంది. ఇంతకీ రైలుదూకబోతున్న కథానాయకుడు సాంతం దూకాడో లేదో? వంటరిగా దూకాడో లేక కథానాయకితో సహా వురికాడో? రైలు దూకటానికి సిద్ధంగా నిలబడ్డ కథానాయకుడు "ఏ వమ్మోయి తొందరగారా" అని పిల్చినట్లుగా అనిపించింది రాధకు.

"అమ్మో! నీయిల్లు బంగారంకాను! అదేం తరగటమే నా తల్లీ. కూరేమయినా నాలుగు ముక్కలవాలా? అంత కండ తీసేస్తే" బామ్మ మందలింపుతో రాధ నెమ్మదిగా జాగ్రత్తగా తరగటం మొదలుపెట్టింది. మొహం ముడుచుకున్న రాధనుచూసి "పని చేసిన ఆడది యెప్పుడూ చెడిపోదు. జ్ఞాపకముంచుకో. రేపత్తారింటికి వెళ్తే నువ్వే సుఖపడ్తావు. నువ్వు పనిచేయకపోతే నిన్నేమీ అనరు. మాకు మేకులు చెక్కుతారుగాని. తల్లిలేనిపిల్ల! విచ్చలవిడిగా వదిలేసారు. ఓపని చేతగాదు పాడూ చేతగాదు. మేం కోడల్ని తెచ్చుకోలేదు మాయింటికి ఓ కోతిని తెచ్చుకున్నాం అంటారు. చక్కగా పని చేసావనుకో మా కోడలు లెంతమంచిదమ్మా! చక్కగా బంగారు పిచ్చుకల్లే పనిచేస్తుంది. దానికి చాతగాని పనంటూ లేదు. వాళ్ళ బామ్మ పెంపకం యెంతమంచిది!" చివరి మాటకి రాధ పకపకా నవ్వేసింది. "అసలు రహస్యం అది" అంది. ముడుచుకుపోయిన ముఖం వికసించటం చూసి "ఆ! అదీ చక్కగా అలా యెప్పుడు నవ్వుతూ వుండాలి. పని చెప్పగానే మొహం గంటు పెట్టుకున్నట్లు కూర్చుంటే యెలా? బామ్మ మాటలతోపాటు రాధ కూర తరగటం కూడా పూర్తయింది. కథానాయకుడు యింక సహించనంటున్నాడు. రాధ గబ గబా సావిట్లోకి వచ్చింది. "ఇదుగో పోతున్నావా? కాస్త ఆకత్తిపీట తీసి ప్రక్కనపెట్టి ఆ పెచ్చులు దొడ్లో పారేసిరా! మాతల్లివి కదూ! మాఅమ్మవిగా" బామ్మ మాట కాదనలేక రాధ వెనక్కు తిరిగింది.

"పనిచేస్తే ఒకరు వంక పెట్టనా మళ్ళా? ఆ! పోనీ పోనీ! అనవులే. మాబంగారు కొండల్లే పనిచేస్తావు నువ్వు. నీకు కృష్ణమూర్తి లాంటి మొగుడొస్తాడులే తప్పకుండా."

యద్దనపూడి సులోచనారాణి

రాధ చేతులు తుడుచుకుని గబగబావచ్చి డ్రాయరుముందు కుర్చీలో కూలబడింది. పత్రికను విసురుగా పడేయ్యటం మూలాన పేజీలు కలిసిపోయినాయి. ఇంక తీరుబడిగా చదవవచ్చనే ఉద్దేశంతో రాధ పేజీలు తిప్పసాగింది.

"రాధా! రాధా!" పైనుంచి వాసు ఇల్లదిరి పోయేటట్లు గావు కేకలు పెట్టటం మొదలెట్టాడు. రాధకు వళ్లు మండిపోయింది. ఇవతల కథానాయకుడు "ప్చ్! లాభం లేదమ్మాయి" అంటున్నాడు. అయినా తప్పలేదు. పత్రికను చేత్తో పుచ్చుకునే రాధ మెట్లదగ్గరకు వెళ్ళింది. అప్పటికే వాసు మెట్లపైకి వచ్చి నుంచున్నాడు.

"ఓ రాధమ్మతల్లీ! ఏ మధురానగరిలో వున్నావు. అరగంటనుంచి ఆపకుండా పిలుస్తున్నాను. గొంతు పగిలిపోతోంది. అరవలేక ప్రాణం పోతోంది", నిటారుగా నుంచుని రాధని బిగ్గరగా పిలవటంవల్ల తన కెన్ని నష్టాలు కలిగాయో చెప్పుకుపోతున్నాడు.

"అయిందా ఉపన్యాసం. ఇంకా ఉందా?"

"ఉపన్యాసం? ఆ మాట వాడవద్దని నీకెన్నిసార్లు చెప్పాను? నేనేమయినా రాజకీయవేత్తననుకున్నావా? వేళాపాళా లేకుండా అడగా పెట్టకుండా ఉపన్యాసం ఇవ్వటానికి. అసలయినా మనం ఉపన్యాసం ఇస్తామంటే...హు!"

"సరే! ఎందుకు పిల్చావో చెప్పకుండానే దండకం యెంత చదివావో!" రాధ విసుక్కుంది.

"ఓ! సారీ సిస్టర్! నా పెన్నెక్కడా కన్పించటం లేదు", వాసు ఒక్కొక్క మెట్టే దిగుతూ తడిలేని కళ్ళని చొక్కాతో తుడుచుకొన్నాడు. రాధకు వళ్ళుమండింది, "నీ పెన్ పోతే నన్ను పిలవటం దేనికి?"అంది.

"మరెవర్ని పిలవను?"

"ఎవర్నా? కావాలంటే బామ్మను పిలు."

"అమ్మా! బామ్మనే!" వాసు దిగుతున్నవాడల్లా రెండు మెట్లు పైకెక్కి "చంపేస్తుంది. అందులో వంటచేస్తోంది గాబోలు. ఆయుధ సమేతంగా వుండి వుంటుంది".

"సరే! ఇంకేం? అయితే వూరుకో! నోరు మూసుకుని బామ్మకు తెలియనియ్యకుండా బుద్ధిమంతుడిలాగ కాలేజీకి దయచేయి" వాసు మళ్ళా మెట్లు దిగటం మొదలెట్టాడు.

"చెల్లాయ్! చెల్లాయ్! కాస్త పెన్ను వెతికిపెట్టవేమ్మా, కాలేజికి టైమైపోతోంది కూడాను. మా ఫిజిక్స్ లెక్చరర్, యమకింకరుడు. నన్ను తంతాడు కూడాను"

"తంతాడా? నీ అంత హీరోనే" రాధ తన చక్రాల్లాంటి కళ్ళను తిప్పుతూ ఆశ్చర్యం అభినయించింది.

"నిజంగా తన్నడులే. తన్ని నట్లుగా అంతకంటె యెక్కువగానే ఖూనీచేసినంత యిదిగా మాటలంటాడు"

"అయితే పడు." రాధ వెనక్కు తిరిగి డ్రాయరు దగ్గరకువచ్చింది.

"పడనా? 40 మంది వున్న క్లాసులో అందులో ప్రక్కనే సుశీ, శశీ, రోజా, వున్న క్లాసులో నేను - మా లెక్చరర్ చేత - మాటలు పడనా?" వాసు మెట్లు దిగి రాధ దగ్గరకు వచ్చాడు.

"అయితే నీ బాధంతా సుశీ. శశీ, గిరీ, రోజా, గీజాముందు మాటలు పడాల్సివస్తుందని అన్నమాట"

"అబ్బబ్బ! నేను మూడుపేర్లు చెప్తే! హ్రస్వంగీ, దీర్ఘంగీ కలిపి మరో రెండుపేర్లు

రాధపడిన బాధ

జరచేసావు. కొత్త పతిక పెట్టవే అమ్మా!" ఆ పాడుపుస్తకం తర్వాత చదువుదుగానిలే! తీరుబ గా!"

"అబ్బబ్బ! ఇదెక్కడి గోడవంటా. నీ పెన్ను నువ్వెక్కడ పెట్టుకున్నావో నాకేం తెలుస్తుంది" రాధ బిగ్గరగా అంది.

"నీకు పుణ్యముంటుంది. గంగానమ్మ తల్లీ. కొత్త అరవబోకు. బామ్మ వింటుంది"

"అయినా ఒక్కరోజు లేకపోతే యేం? పోనీ మీ సింహాన్ని అడుగరాదూ?" రాధ ఎందుకయినా మంచిదని కంఠం తగ్గించింది.

"మా సింహం అసలు కాలేజీకి వెళ తీసుకువస్తేగా"

"పోనీ ఆ లెక్చరర్నే అడుగు"

"అమ్మో! ఇంకా యేమయినా వుందా? ఆయన్ని చూస్తుంటే అచ్చు మన బామ్మ గుమ్మరిమి అట్టకొడ చేతపుచ్చుకుని మీద కొచ్చినట్లే వుంటుంది! అసలయినా యీ పాటికి పతికి యివ్వనే యిచ్చేదానివి"

రాధ యిక గత్యంతరం లేక పత్రిక అక్కడ పడేసి పైకి వెళ్ళింది. డ్రాయరు సొరుగులు, బీరువాలు, పుస్తకాలు, లాగూలు అన్నీ వెతికింది. చివరకు మాసిన బట్టలు పారేసిన బుట్టలో ఒక పాంటు జేబుకి సురక్షితంగా అంటిపెట్టుకుని వుంది.

"విడిచిన బట్టలు బుట్టలో పారేసినప్పుడు కొత్త జేబుల్లో యేమున్నాయో చూచుకోగూడదూ?" వాసుకు పెన్ను యిస్తూ రాధ మందలింపుగా అంది.

"తీరికేది చెల్లాయి? నువ్వు చూస్తూనే వున్నావుగా. అయినా నాకు తెలియకడుగుతాను. వూరికేనే వుంటావుగదా? కొత్త నా విషయం చూడగూడదూ? ఆడపిల్లలకు చదువు కావాలో అని మా మగవాళ్లు గోల పెట్టి చెప్పించేది యెందుకు?"

"అన్నానికి రారా వాసూ!" అన్న బామ్మ పిలుపుతో వాసునోటికి తాళం పడ్డది. ఎదురు మేకులు చెక్కటమంటే యిదే గాబోలు అనుకుంది రాధ.

డ్రాయరుముందు కూలబడి పత్రిక తెరిచింది. అరగంట, గంటనుంచి నీకోసం వెయిట్ చేస్తున్నా అన్నాడు కథానాయకుడు. రాధ కథ మొదలు పెట్టబోయేసరికి "అమ్మాయ్! రాధా!" పూజామందిరంలోంచి మామయ్య పిలుపు విన్పించింది. చచ్చాంరా భగవంతుడా! అనుకుని మరో పిలుపు పిలిపించుకోకుండానే రాధ పూజా మందిరంలోకి వెళ్లింది.

"ఇక్కడ పూలేవమ్మా! అబ్బ! తల్లీ! కొత్త నా సంగతి చూడవమ్మా అని యెన్ని సార్లు చెప్పాను." ఇలాటి వాళ్లకు యెదురు చెప్పగూడదని రాధ అనుభవంతో నేర్చుకుంది. మౌనంగా పూలుకోసుకొచ్చి అక్కడ పెట్టింది.

"అయ్యో! ఇవాళ మరీ తక్కువ పూశాయేం? అవును మరి! పాపం! వాటికి నీళ్లూ నిప్పులూ వుంటేగా! చూడు రాధా! చెబుతున్నానని మామయ్యమీద కోపగించుకోకు సుమా! కొత్త ఆ చెట్ల సంగతి చూడగూడదూ? వూరికేనే వుంటావుగా తల్లీ! చెట్లని జాగ్రత్తగా చూడటంవల్ల యెన్ని లాభాలో చూడు! ఒకటి. ఊరికే కూర్చుంటున్న నీ శరీరానికి చక్కని వ్యాయామం! రెండు అదిగూడా ఒక కళే. అంటే మనం శరీరానికి వ్యాయామం యిచ్చుకోవటమే కాకుండా ఒక విధంగా కళని పోషించటం! మూడోది పూలు! యెంత అందమైనపూలు! మనం డబ్బుపెట్టి కొనుక్కోవాలంటే సాధ్యమా?"

మామయ్య పూజమాట మర్చిపోయి ఉపన్యాసం దంచుతున్నాడు. రాధ ఇంక నిలబడలేక వెనక్కు తిరిగింది. "వెళ్తున్నావా? నాకు తెలుసులే యివి నీకు రుచించవని. పోనీలేగాని 10 గం|| దాటినట్లుంది. మీ అత్తయ్యకు మందుకు టైమయినట్లుంది. మర్చిపోకుండా మందుతోపాటు నారింజ రసంగూడా యివ్వు తల్లీ!" మామయ్య పూజకు వుపక్రమించాడు.

వింత వ్యక్తులు అనుకుంది రాధ. కథలో

కథానాయకుడు బుంగమూతిపెట్టి కూర్చున్నాడు. అయినా తప్పదనుకుంది రాధ. మేనత్త గదిలోకి వెళ్లింది.

రాధ యిచ్చిన నారింజరసం గ్లాసు తీసుకుంటూ ముక్కుతూ మూలుగుతూ "కాస్త ఆ పిల్ల లెక్కడకు పోయారో చూడు తల్లీ. మరీ బహద్దాయిల్లాగా తిరుగుతున్నారు. మట్టిలో కొట్టుకుంటున్నారో యేం యేడుస్తున్నారో! కాస్త పిలిచి నీళ్లుపోసి అన్నం పెట్టించు తల్లీ! అమ్మ మడికట్టుకున్నట్టుంది. కాస్త వాళ్లని చూడమ్మా. మీ మామయ్య వున్నారన్నమాటేగాని..." ఆయాసంతో మూలుగుతూ అత్తయ్య వెనక్కు వాలింది. తలక్రింద దిండు సరిచేసి శాలువా కంఠం దాకా కప్పి తలుపులు చేరవేసి రాధ యివతలకు వచ్చింది.

"ఇప్పుడైనా రావమ్మా మహాతల్లి" అని కథానాయకుడు విసుక్కున్నాడు. "అత్తయ్యా!" బాబూ పాపదగ్గర కొచ్చారు. కథానాయకుడివంక జాలిగాచూసి రాధ దొడ్లోకి వెళ్ళిపోయింది.

పిల్లల పనయిపోయిం తర్వాత యివతలకు వస్తుండగా తండ్రి ఆఫీసుకు వెళ్లబోతూ లోపలకు వచ్చి "అమ్మా! రాధా" అని పిలవటంలో, రాధ సావిట్లోకి వచ్చింది. "చూడు తల్లీ! నీ రాత యెంతో బాగుంటుంది. క్రిందటిసారి మా ఆఫీసర్ యెంతో బాగుందన్నాడు. ఈ కాసిని కాగితాలు ఫెయిర్ కాపీచేసి పెట్టమ్మా. రెండుగంట లయేసరికి మనిషిని పంపుతాను. పంపించేయాలి. ఆ! చూడు కాస్త జాగ్రత్తగా తప్పులు లేకుండా వ్రాయి. నీకు చెప్పలేవవసరం లేదనుకో! జాగ్రత్తగా వ్రాయి. రెండుగంట లయేసరికి పూర్తికావాలి. యెలా వ్రాస్తావో. నీ యిష్టం." రాధ వచ్చే నిట్టూర్పును ఆపుకుంటూ కాగితాలు తీసుకుంది.

నాన్నగారు ఆఫీసుకు వెళ్లిపోయారు. అత్తయ్య పడుకుంది. మామయ్య వైకుంఠం గారింటికి చదరంగం ఆడుకోటానికి వెళ్లాడు. అన్నయ్య కాలేజికి వెళ్లాడు. పిల్లలు బడికి పోయారు. కథానాయకుడు అమ్మయ్య అనుకున్నాడు.

"అన్నం తిని నీ యిష్టం వచ్చినంతసేపు చదువుకో తల్లీ. నా పని అయిపోతుంది!" వంటింట్లోంచి బామ్మ పిల్చింది.

భోంచేసి వచ్చి డ్రాయరుముందు స్థిమితముగా కూలబడింది రాధ. వెనకాల బామ్మ వచ్చి "యేది రాధా! నిన్నటి తర్వాత పద్యాలు చదువు," అంది వత్తులు బుట్టముందు పెట్టుకుని వక్కనముల్తూ. "నేనిప్పుడు చదవలేను బాబూ!" రాధ యింక విసుగును ఆపుకోలేక పోయింది.

"యేం?" ప్రత్తి విడదీస్తూ బామ్మ వత్తి పల్కింది.

కాల్గేట్ క్లోరోఫిల్* చిగుళ్లను గట్టిపరుస్తుందని

వైద్యపరీక్షలో రుజువైంది!

చిగుళ్లను బలపరుస్తుంది!

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో రోజూ పళ్లను క్రమంతప్పకుండా తోముకుంటే చిగుళ్లు గట్టిపడడానికి అవసరమైన జీవకణాలు పెరుగగలవు.

దుర్గంధాన్ని వెంటనే, గట్టిగా నిర్మూలిస్తుంది!

ఇతర మామూలు టూత్ పేస్ట్‌లకంటే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్ దుర్గంధాన్ని గట్టిగా నిర్మూలించగలదని ఇటీవల జరిగిన పరీక్షలో రుజువైంది.

దంతక్షయాన్ని నివారిస్తుంది!

భుజించగానే కాల్గేట్ క్లోరోఫిల్ టూత్‌పేస్ట్‌తో పళ్లు తోముకుంటే పళ్లమెరుగును హరించే ఆమ్లాలను తగ్గించి, తద్వారా దంతక్షయాన్ని నివారించగలదు!

ఇంతకు మించి సచేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్ లేదు!



* నీటిలో కరిగే క్లోరోఫిలిన్స్ గలవు.

ఇప్పుడు! ఆదాయకరమైన పెద్దసైజులో దొరుకుతుంది

CTPA/Q/58

★ రాధపడినబాధ ★

"నాకంఠం బాగాలేదు-నొప్పిగావుంది."

"నీ కంఠానికేమే నిక్షేపం లాగుంటుంది. పద్యాలు గొంతెత్తి చదువుతే ఆ నొప్పి గిప్పి గూడా పోయి నాళాలు సరి అవుతాయి."

రాధకు నవ్వు వచ్చింది.

"ఆ! రాధా! ఆ దిక్కుమాలిన పుస్తకాలు నోరెత్తకుండా లోపలలోపల చదువుకుంటే యేమవుతుంది మరి? నరాలు బిగుసుకు పోతాయి. లే! లే! ఇవాళ నీకు బావ దగ్గర్నుంచి ఉత్తరం వస్తుందిలే!"

రాధ నవ్వుకుంటూ ఆధ్యాత్మ రామాయణ గ్రంథంతీసి బామ్మముందు కూర్చుని వరుసగా పది పద్యాలు రాగయుక్తంగా పాడింది. హఠాత్తుగా నాన్నగారిచ్చిన కాగితాలు జ్ఞాపకానికి వచ్చాయి.

"ఇంక చాల్లే బామ్మా! నాన్నగారిచ్చిన కాగితాలు వ్రాయాలి" అంది.

"సర్లే వెళ్లు." అంతవరకూ జోగుతున్న బామ్మ చెంగు పరుచుకుని క్రింద పడుకుంది.

రాధ తండ్రి ఆఫీస్ రూములో వెళ్లి కూర్చుంది. రెండుగంటలసేపు ఆలోచనల్నీ, ఆవేశాలని దూరంగాపెట్టి మనసు కాగితాల మీద లగ్నం చేసింది.

పూర్తయిన కాగితాలు సీరియల్‌గా నంబరువారీ పెట్టి, పేపరు క్లిప్ తగిలించి, మావయ్య అనుకుని వెనక్కు వాలింది. రెండుగంటలు తెదేకంగా కూర్చుని వుండడం వల్ల నడుం, మెడ నొప్పిపుట్టింది. "అమ్మాయిగారూ!" వాకిట్లోంచి కేక వినిపించింది. రాధ కాగితాలు వచ్చిన మనిషికిచ్చేసి సంతృప్తిగా నిట్టూర్చి వచ్చి డ్రాయరు ముందుగా కూర్చుంది. నడుము నొప్పి పుడుతోంది. పోనీ కాసేపు పడుకుందామా అనుకుంది. ఇంతలో వాకిట్లో "ఉత్తరాలండీ" పోస్టుమాన్ కేక వినిపించింది. రాధ బామ్మ జోస్యాన్ని పూహించుకుంటూ వాకిట్లోకి వచ్చింది. ఒక వుత్తరమూ, పార్సిల్ వచ్చాయి. రాధ ఆత్రంగావిప్పింది యేమిటో చూదామని. తీరాచూస్తే కథ! బావవ్రాసినకథ! వుత్తరంగూడా బావ వద్ద నుంచే! అందులో యిలా వుంది.

"రాధా,

నా కథ పంపుతున్నాను. కొత్త కాపీ చేసిపెట్టు. నీ వ్రాతతో వెళ్ళినకథ లింత వరకూ తిరిగిరాలేదు. కాబట్టి నీ వ్రాతమీద నాకు చాల నమ్మకంవుంది. ఇది పెద్దనవల. సీరియల్‌గా అచ్చవుతే యెంతపేరువస్తుందో నీ బావకు ఆలోచించుకో! వూరికే నే వుంటావుగాబట్టి కాస్త శ్రద్ధవహించి త్వరలో పూర్తిజేయ ప్రార్థన. నేను సోమవారం ఉదయం 10 గం॥కు వస్తాను. నువ్వు ఆదివారం సాయంత్రానికి పూర్తిజేసి వుంచాలి. (సోమవారం 10 గం. వరకూ నీ అలంకరణే సరిపోతుంది గాబట్టి). ఊరికేవున్న నీకు చక్కని కాలక్షేపం గదూ?

నీ బావ

ప్రసాదు."

రాధకు వళ్ళు మండిపోయింది. చివరా మాటలు యెందుకో? "వూరికే నే వుంటావుగా నా పని చూసిపెట్టు!" ప్రపంచంలో మనుష్యులంతా ఒకటే టైప్ అనుకుంది రాధ. ఆలోచనలోవున్న రాధకు హఠాత్తుగా కథానాయకుడికేక విన్పించింది. రాధ పత్రిక తెరిచింది.

వీధి తలుపెవరో కొట్టారు. తనివాకే చాలా వర్ణ్యపువేళలో కథ మొదలుపెట్టాను అనుకుంది. లేచి వెళ్ళి తలుపుతీసింది. ఎవరో ఒకావిడ, ఆవిడను రాధెన్నడూ చూడలేదు. "కనకమ్మగారున్నారా?" అంటూ రాధ సమాధానం చెప్పకముందే లోపలకు వచ్చేసింది.

తర్వాత తెల్సింది బామ్మా, ఆ వచ్చినావిడా చిన్నప్పటి స్నేహితురాండ్రని. ఆవిడ మాటలమధ్యలో అడిగింది. "మీ మనవరాలికి కుట్లు, అల్లికలూ యేమయినా వచ్చా అని?" బామ్మ రావని తలూపింది. ఆవిడ ఆశ్చర్యపోతూ "మరి వూరికినే వుంటోంది గదా? యేంచేస్తుంది? పిల్లలలా కాలం పాడుచేస్తూ కూర్చుంటే తనిలా చూస్తూ ఊరుకోలే" నంది. రాధ కేమనుకోవాలో తోచలేదు.

ఆ రాత్రి పడుకోబోతూ రాధ పత్రిక తెరిచింది. కథ యేమయినాసరే పూర్తిచెయ్యాలనే గట్టి పట్టుదలతో.

"అబ్బబ్బ! అసలే దోమలతో చస్తుంటే ఆ దీపమేమిటే రాధా! కాస్త తగ్గించివేద్దూ. పగలల్లా యేంచేస్తావు? వూరికినే వుంటావుగా!" రాధ రోషంతో పత్రిక అవతలకు గిరాటుకొట్టింది. "అంత కోపమైతే యెలాగే?" బామ్మ మరోవైపు తిరిగి పడుకుంది.

రాధ బరువెక్కిన తలని దిండులో దూర్చుకుంది. బామ్మకు కూరలు తరగాలి. అన్నయ్య పారేసుకున్న పెన్నులు వెతికియివ్వాలి. మామయ్య పూజవిషయాలు చూడాలి. చలిజ్వరంతోవున్న అత్తయ్యకు మందులు చూడటమేగాకుండా పిల్లల్ని చూడాలి. నాన్నగారికి కాగితాలు వ్రాసిపెట్టాలి. బావకు కథలు కాపీచేసిపెట్టాలి. కుట్లుకుట్టాలి, అల్లికలు అల్లాలి. కాని చిత్రమేమిటంటే ప్రతివాళ్ళు యెవరికివాళ్లే నా విషయం చూడరాదా అంటారు. అందులోగల సబబు వేడెక్కిపోయిన రాధ బుఱ్ఱకు అర్థంగాలేదు. దిండులో మొహం దాచుకుని రైల్లోంచి ఊరకటానికి సిద్ధంగా వున్న కథానాయకుడిని గురించి ఆలోచిస్తూ నిద్రపోయింది న్యూసెన్సుజీవితం వదిలి సహజ జీవితంలోకి అడుగుపెడ్తూ తికమకపడ్తున్న రాధ. ★

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్యనుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డువ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును. నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశమగనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుడు చేయడమగును. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారి పరీక్షించిచూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.